క్లుప్తంగా

మత్స్య కార్మికుల అభివృద్ధికి సహకరించండి



కోనరావుపేట: మత్స్య కార్మికుల అభివృద్ధికి సహకరించాలని జిల్లా మత్స్య సహకార సంఘం నాయకులు కోరారు. కొలనూర్‌లో ఆదివారం ప్రభుత్వ విప్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం, వైస్‌చైర్మన్ అంబటి శేఖర్, వివిధ మండలాల అధ్యక్షులు కీసరి శ్రీనివాస్, కీసరి నాగరాజు, శేఖర్, దండు శ్రీనివాస్, గొడుగు నర్సయ్య, జిల్లా నాయకులు చొక్కాల రాము, బొజ్జ కనుకయ్య, బాలరాజు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నేరెళ్ల ఇస్కాన్‌లో శ్రీగౌర పూర్ణిమ



కేకే మహేందర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న ఇస్కాన్ పూజారులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని నేరెళ్ల శివారులోని అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) ఫామ్‌లో ఆదివారం శ్రీగౌర పూర్ణిమ (హోలీ)ను ఘనంగా నిర్వహించారు. హరినామ సంకీర్తనం, గౌర నితాయ్(కృష్ణ బలరామ) మహా అభిషేకం, మంగళహారతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి ఇస్కాన్ ఫామ్‌ను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

వేములవాడ: జిల్లా మాలజంగం మహేశ్వరుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడు కురుకుంట్ల శ్రీశైలం, ఆరె భిక్షపతి ఆధ్వర్యంలో ఎన్నికలు, ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆరె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఏరుపుల రాజేశం, కోశాధికారిగా కందూరి సత్యలింగం, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా చిదిరె ప్రభుస్వామి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్ల గౌడ యువసేన కమిటీ అధ్యక్షుడిగా పెరుమాండ్ల సందీప్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా విక్కుర్తి హరీశ్, కార్య నిర్వాహణ అధ్యక్షుడిగా గొల్లపల్లి నవీన్, కార్యదర్శిగా బైరగోని గణేశ్, సహాయ కార్యదర్శిగా పాలకుర్తి మనోజ్, కార్యవర్గ సభ్యులుగా పరకాల సృజన్, జవ్వాజి ప్రణయ్, మనోజ్, రంజిత్ తదితరులు ఎన్నికయ్యారు.

ఆర్థికసాయం అందజేత

బోయినపల్లి: మండలంలోని అనంతపల్లికి చెందిన అలువాల రాకేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకుల సహకారంతో రూ. 30వేలు ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధిత కుటుంబానికి అందించారు. ఇక్కడ కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, నాయకులు బోయిని ఎల్లేశ్, ఏనుగుల కనుకయ్య, ఎండీ.హుస్సేన్, నిమ్మ వినోద్, గోపాల్, వంశీ తదితరులున్నారు.

నేడు వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 25న సోమవారం హోలీ పండుగ సందర్భంగా వసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, అర్చకుడు నవీన్‌చారి ఆదివారం తెలిపారు. ఏటా హోలీ పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.

రంజాన్ ఘుమఘుమలు



హలీం తయారు చేస్తున్న నిర్వాహకులు



హలీం కేంద్రంలో కస్టమర్లు

- రంజాన్ మాసంలో ప్రత్యేక వంటకాలు
- జిల్లాకేంద్రంలో పలుచోట్ల హలీం కేంద్రాల ఏర్పాటు
- రుచులను ఆస్వాదిస్తున్న పట్టణ ప్రజలు
- ఒక్కరోజుకు రూ.30వేల వరకు విక్రయాలు



సిరిసిల్లకల్చరల్: రంజాన్ మాసం అంటేనే కఠినమైన ఉపవాస దీక్ష. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. అలసిన శరీరానికి ఇఫ్తార్ తర్వాత తీసుకునే ఆహారం పౌష్టికాహారం అయి ఉండాలి. జిల్లా కేంద్రంలో పలుచోట్ల హలీం కేంద్రాలు వెలిశాయి. రంజాన్ మాసం ప్రత్యేక రుచులను ప్రజలకు పరిచయం చేస్తూ ఉపాధి పొందుతున్నాయి.

ఆరేళ్లక్రితమే ప్రారంభం

జిల్లాకేంద్రంలో హలీం కేంద్రాల ఏర్పాటు ఆరేళ్ల క్రితం ప్రారంభమైంది. పంచాయతీ రాజ్ కార్యాలయం అతిథి గృహం పక్కన మొదలైన ఈ కేంద్రం తొలిసారి రంజాన్ ప్రత్యేక రుచులను ప్రజలకు పరిచయం చేసింది. ఆదరణ పెరగడంతో ఈసారి మరో రెండు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. గోపాల్‌నగర్ జంక్షన్‌లో ఒకటి, గీతానగర్‌లో నెహ్రూ పార్క్ ముందు మదీన హలీం పాయింట్ ప్రారంభించారు. ఈ కేంద్రాలు రంజాన్ మాసం తొలిరోజు నుంచి పండుగకు ఒక రోజు ముందువరకు కొనసాగుతాయి. సీజనల్‌గా జరిగే ఈ వ్యాపారం నిర్వాహకులకు కలిసి వస్తోంది. ప్రతికేంద్రంలో ఒక్కరోజుకు కనీసం రూ.20 నుంచి 30 వేల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. ప్రత్యేక వంటకాలను తయారు చేసే వంట మాస్టర్‌కే నెలరోజులకు కనీసం రూ. 60వేలు అందిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

పోషకాల హలీం..

చికెన్‌తో తయారు చేసే ఈ ప్రత్యేక వంటకంలో దాదాపు తొమ్మిదికి పైగా పప్పు దినుసులు ఇతర మసాలాలు వేసి తయారు చేస్తున్నారు. కొందరికి మరింత శక్తి పుంజుకునేలా హలీం ఉంటుందని నిర్వాహకులు తెలుపుతున్నారు. దీంతో పాటు చికెన్ కర్రీ, రుమాలీ రోటీ, చికెన్ లెగ్ పీసులు బిర్యానీ వంటి సంప్రదాయ వంటకాలతో పాటు డబుల్ కా మీఠా అనే స్వీట్‌తో చవులూరిస్తున్నారు.

ఈసారే మొదలుపెట్టా



ఈ సంవత్సరమే హలీం పాయింట్ ప్రారంభించా. రూ. లక్ష వరకు పెట్టుబడి అయింది. రోజూ సాయంత్రం సందర్శకులు వస్తున్నారు. రూ.20 వేల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. ముస్లింలతో పాటు నాన్ ముస్లింలు కూడా రంజాన్ రుచులను ఆస్వాదిస్తున్నారు.

– ఎండీ రఫీయొద్దీన్,

ఆరేళ్ల క్రితం ప్రారంభించా



ఆరేళ్ల క్రితం మొదటిసారి హలీం పాయింట్ ప్రారంభించా. ఇప్పుడిప్పుడు ప్రజలు ఎక్కువగా వస్తున్నారు. బతుకుదెరువు కోసం వచ్చేవారికి ఢోకా లేదు. రూ.100తో నచ్చిన వంటకాన్ని తీసుకునేలా ఏర్పాట్లు చేశాం. రోజూ రూ.30 వేల వరకు గిరాకీ జరుగుతోంది.

– మునీర్, హలీం పాయింట్ నిర్వాహకుడు

తరచూ వస్తాను



రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరిస్తా. రూ.100కు బిర్యానీ కూడా దొరకదు. కానీ హలీం పాయింట్లలో బిర్యానిని సామాన్యులకు విక్రయిస్తున్నారు. చికెన్ హలీం, ఇతర వంటకాలు బాగుంటున్నాయి. తరచూ ఇక్కడికి వస్తుంటాను.

– బషీర్, స్థానికుడు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



తంగళ్లపల్లి : పార్టీలో చేరిన వారితో కేకే మహేందర్ రెడ్డి

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండల ఆర్ఎంపీ, పీఎంపీలు ఆదివారం జెడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, నాయకులు లింగారెడ్డి, ఎంపీటీసీ రాము, రాజు, చొప్పదండి ప్రకాశ్, వైద్య శివప్రసాద్, శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని బుగ్గరాజేశ్వరతండాలో బీఆర్ఎస్‌కు చెందిన మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి అజ్మీరా రాజు, గ్రామశాఖ అధ్యక్షులు అజ్మీరా రవినాయక్‌తో పాటు 13 కుటుంబాలకు చెందినవారు కాంగ్రెస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, నాయకులు బుచ్చాగౌడ్, చెన్ని బాబు, గణపతినాయక్, శ్రీపాల్ రెడ్డి, రాజేందర్, బానోత్ శ్రీధర్, భూక్య లాలు, ధరావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

ముస్తాబాద్: మండలకేంద్రంలో నీటి ఎద్దడి నివారణకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. సినిమా టాకీస్ ఏరియాలో బోరు మోటారు కాలిపోవడంతో, రెండ్రోజులుగా నల్లా నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో పంచాయతీ అధికారులు ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు. ఇంటింటికీ ట్యాంకర్‌తో నీరందిస్తున్నారు. బోరు మోటారు కాలిపోవడం, మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



ఏడాదిగా సాగుతున్నాయి..

- రూ.9 కోట్లతో మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణం
- ఏడాదిగా నత్తనడకన సాగుతున్న పనులు
- వచ్చే విద్యా సంవత్సరంలోనైనా అందుబాటులోకి వస్తుందా?
- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు



తంగళ్లపల్లిలో నత్తనడకన సాగుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులు

తంగళ్లపల్లి (సిరిసిల్ల): మండలకేంద్రంలోని సర్కారు పాఠశాలలోకొత్త భవనాల నిర్మాణ పనులు ఏడాదిగా సాగుతున్నాయి. కొత్త భవనాల నిర్మాణం కోసం పాత తరగతి గదులను పూర్తిగా కూల్చివేశారు. పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియనుండగా వచ్చే విద్యాసంవత్సరంలోనైనా నిర్మాణం పూర్తవుతుందో లేదోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇక్కట్లు తప్పేలా లేవు. సరిపడా తరగతి గదులు లేకపోవడంతో పదో తరగతి పరీక్షల నిర్వహణ కష్టంగా మారి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ప్రత్యేకంగా పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది.

ప్రముఖుల విద్యాభ్యాసం

మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు చరిత్ర ఉంది. ఈ పాఠశాలను నిజాం పాలనలో 1944లో నిర్మించారు. ఈ పాఠశాలలో ఎంతో మంది ప్రముఖులు విద్యనభ్యసించారు. వారిలో సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే జువ్వాడి నర్సింగరావు, పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి, హైకోర్టు న్యాయమూర్తి వైద్య ప్రసాద్, పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్‌బాబుతో పాటు పలువురు ఈ పాఠశాలలోనే చదువుకున్నారు.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా..

మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)ను రూ.9 కోట్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో సర్వాంగ సుందరంగా, అన్ని వసతులతో నిర్మించేందుకు ఇప్పటికే ప్రక్రియ ప్రారంభమైంది. గతేడాది ఏప్రిల్ 22న నూతన పాఠశాల భవనం నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆధునిక వసతులు, విశాలమైన తరగతి గదులు, విద్యార్థులకు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. దాంతోపాటు క్రీడల కోసం ప్లేగ్రౌండ్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కానీ ఏడాది కావస్తున్నా నిర్మాణాలు మాత్రం పూర్తికాలేదు.

పూర్తయితే సౌకర్యం



జెడ్పీ ఉన్నత పాఠశాల నూతన భవనం నిర్మాణ పనులు గతేడాది ఏప్రిల్ నెలలో మొదలయ్యాయి. ఈ విద్యా సంవత్సరం పూర్తి కావస్తోంది. ఇప్పటికైనా నిర్మాణ పనులు వేగంగా చేపట్టి పూర్తిచేస్తే వచ్చే విద్యా ఏడాదికి విద్యార్థులకు ఇబ్బంది తప్పుతుంది.

– దూస గోవర్ధన్, హెచ్ఎం తంగళ్లపల్లి

పనుల్లో వేగం పెంచాలి



మండలకేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉంది. సెలవులు ముగిసే సమయానికి విద్యార్థులకు పాఠశాల భవనాలు అందుబాటులోకి రావాలి. నిర్మాణ పనుల్లో వేగం పెంచి వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తిచేయాలి.

– పడిగెల మానస, ఎంపీపీ, తంగళ్లపల్లి

గడువులోగా పూర్తిచేస్తాం



కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులు రూ.9 కోట్లతో పాఠశాలను అత్యాధునికంగా నిర్మిస్తున్నారు. పాఠశాల నిర్మాణం ఆలస్యమవుతున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం. గడువులోగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తాం.

– పూర్మాని మంజుల, జెడ్పీటీసీ తంగళ్లపల్లి

కేటీఆర్ వల్లే చేనేత రంగం వెనుకబాటు



మాట్లాడుతున్న ప్రవీణ్ జే టోని

తంగళ్లపల్లి: సిరిసిల్లలో చేనేత రంగం వెనకబాటుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆరే కారణమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆరోపించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత రంగానికి కేటాయించిన రూ.1800 కోట్లలో అవినీతి జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంలో పంటనష్టం జరిగితే పట్టించుకోవడం లేదని, బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు, పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, ఎంపీటీసీ బైరినేని రాము, నాయకులు శ్రీకాంత్ గౌడ్, గడ్డం మధుకర్ (ఛోటు), చుక్క రాజశేఖర్, ప్రశాంత్, సామల గణేశ్, బాలసాని శ్రీనివాస్, అంకారపు మహేశ్, ఆరెపల్లి బాలు, ముక్క వాసు, మిరాల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, భాను, కిషన్ పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకే



తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డిపేట: వాహనదారులులు మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మద్యం తాగి మండల కేంద్రంలో ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..కొందరు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ఎస్సై రమాకాంత్, ఏఎస్సై కిషన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

కోనరావుపేట: మండలంలోని మంగళ్లపల్లి పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2007–08 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదివిన విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్కూల్‌లో చదివిన రోజులను గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులు మాదవరెడ్డి, భూపాల్‌రెడ్డి, హరితను సన్మానించారు. కార్యక్రమంలో ఉప్పుల శ్రీకాంత్, కోటగళ్ల దివాకర్, ప్రశాంత్, మధు, మల్లేశం, విమల, మౌనిక, శ్రీలత, పల్లవి, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం పరిధిలోని కిషన్‌దాస్‌పేట మండల ప్రాథమిక పాఠశాలలో ఆదివారం స్థానిక అశ్విని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 165 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కంటి ఆపరేషన్లు అవసరమున్న వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అభినయ్ మాట్లాడుతూ..గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటివైద్యులు నవనీత్, సిబ్బంది రాజు, కార్తీక్, జుబేర్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పక్కనే చెత్త..

ముస్తాబాద్: ముస్తాబాద్, పోతుగల్ రహదారి వెంట రోడ్డుపక్కనే చెత్త వేస్తున్నారు. రోడ్డుకిరువైపులా చెత్త, విస్తారాకులు, పాత బట్టలు, చికెన్, మటన్ సెంటర్లలోని వ్యర్థాలు ఇక్కడ పారవేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది ప్రతిసారి తొలగిస్తున్నా కొంతమంది మళ్లీ వేస్తున్నారు. పలుసార్లు అవగాహన కల్పిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

'టెట్' ఫీజు తగ్గించాలి

గంభీరావుపేట: టెట్–2024 పరీక్షల ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచిందని, వెంటనే తగ్గించాలని ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఒక పరీక్షకు రూ. 200, రెండు పరీక్షలకు రూ. 400 ఉండేదన్నారు. త్వరలో నిర్వహించనున్న టెట్ పరీక్ష ఫీజు పరీక్షకు రూ. వెయ్యి, రెండు రాస్తే రూ. 2వేలు పెంచారన్నారు. దీంతో అభ్యర్థులకు ఫీజులు చెల్లించడం భారంగా మారుతుందన్నారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేత

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం ఆరెపల్లిలో ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం నిర్వహించారు. పోటీల్లో మూడు టీమ్‌లు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి ఇటిక్యాల వెంకటేశ్ టీమ్‌కు, రెండో బహుమతి గుండకార్ల నరేశ్ టీమ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనందరెడ్డి, సిలివేని మల్లేశం, ఇటుకల నవీనరాజు, లింగయ్య, తదితరులున్నారు.

మల్లేశంకు కేకే పరామర్శ

సిరిసిల్లటౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ సీపీఐ నాయకుడు సామల మల్లేశంను కాంగ్రెస్ నియోజకవర్గం ఇచార్జి కేకేమహేందర్‌రెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, తంగళ్లపల్లి అధ్యక్షుడు టోని, వైద్య శివప్రసాద్, సూర దేవరాజు, తదితరులున్నారు.

బోయినపల్లి: మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన రాకేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అజ్జు, నాయకులు పురుషోత్తం రెడ్డి, రాజయ్య, మల్లేశం తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిరకు చెందిన కంచర్ల బాలయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మాండ్లు పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఘన నివాళి

సిరిసిల్లటౌన్: డాక్టర్ పూర్ణచందర్ వర్ధంతిని సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాత బస్టాండ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పట్టణంలో పలువార్డులు, మండలాల్లోని పలు గ్రామాలను దత్తత తీసుకొని ఉచిత వైద్యం అందించిన పూర్ణచందర్ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. అర్బన్‌బ్యాంకు డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, సత్యసాయి సేవాసమితి కన్వీనర్ అన్నల్‌దాస్ రాము, మనిత, బూర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని కేసీఆర్ డబుల్‌బెడ్ రూం కాలనీలో నివాసముండే మంద నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల మురళీగౌడ్ బియ్యం, నిత్యవసరాలు అందించారు. నాయకులు కాలనీవాసులున్నారు.